www.jananinadam.com
RNI NO.TELTEL /12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం    Follow :

Simultaneously published from Asifabad & Hyderabad.
ఎడిటర్ జాధవ్ రోహిదాష్ | సంపుటి : 1 సంచిక:154 | గురు వారం 21-11- 2024 | పేజీలు: 5 వెల: రూ.3.00



విలెకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460



2వ పేజీలో...

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత..

### 50 శాతం ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోం

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ ప్రమాదకర స్థాయికి చేరుకోవడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. బుధవారం వరు సగా మూడో రోజుకూడా కాలుష్యం క్షీణించి ప్రమాదకరస్థాయిలో కొనసాగుతోంది. ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతంలో బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 450 కంటే ఎక్కువగా నమోదైంది. పలు ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచి మరింత ఎక్కువగానే ఉంది. సోమవారం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (490) స్థాయితో పోలిస్తే మంగళవారం 460తో స్వల్పంగా మెరుగుదల నమోదైంది.





2వ పేజీలో...



## అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కేసీఆర్

- రుణమాఫీపై చర్చ చేద్దామా
- నీవెంత అభివృద్ధి చేశావో..నేనెంత చేశానో చర్చిద్దాం
- వేములవాడ రాజనన్ననూ మోసం చేసిన కేసీఆర్
- పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు
- స్థానిక ఎన్నికల్లో మీ సంగతి మరోమారు చూస్తాం
- కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
- రంగనాయక్ సాగర్ భూముల్లో హరీష్ రావు ఫామ్‌హౌజ్
- అందరి లెక్కలు తీస్తున్నాం...అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
- వేములవాడ విజయోత్సవ సభలో సిఎం రేవంత్ విమర్శలు

వేములవాడ, : ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమీక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా? అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు.



## పోలింగ్ లో సరికొత్త రికార్డు సృష్టించాలి

2వ

### ప్రధాని నరేంద్ర మోడీ

**ఢిల్లీ:**మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ మహారాష్ట్ర, జార్ఖండ్ ఓటర్లకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయబోతున్నవారిని దృష్టిలో పెట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ పోస్టు పెట్టారు. 'నేటి పోలింగ్‌లో సరి కొత్త రికార్డును సృష్టించాలని' విజ్ఞప్తి చేశారు. తొలిసారిగా ఓటు వేయబోతున్న యువ ఓటర్లకు అభినందనలు తెలిపారు. మహారాష్ట్ర ఓటర్లకు కూడా మోడీ ఒక సందేశం ఇచ్చారు.



2వ పేజీలో...

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

హైదరాబాద్ : బంజారాహిల్స్‌లోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. కేటీఆర్‌కు బీఆర్ నాయుడు వేంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్.. బీఆర్ నాయుడికి శాలువా కప్పి వేంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు. తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తుల దర్శనానికి తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణలోకి తీసుకోవాలని టీటీడీ చైర్మన్‌కు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.



## కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

కరీంనగర్, నవంబర్ 20, : కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ హీట్ క్రియేట్ చేస్తోంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్‌విచారణను స్పీడప్ చేసింది.ఆరోపణలు, అక్రమాలకు సంబంధించి ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది కమిషన్. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నేడు మరోసారి హైదరాబాద్‌కు రాబోతుంది.

2వ పేజీలో...



## వ్యవసాయాభివృద్ధికి.. చేయూత

### మంత్రి పొంగులేటి వెల్లడి

ఖమ్మం,నవంబర్20 : వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగు ంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని...


2వ పేజీలో...



## కాకరేపుతున్న లగచర్ల..

మహబూబ్ నగర్, : తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారిన.. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో కలెక్టర్ పై దాడి ఘటనలో రోజుకో కీలక విషయం చోటు చేసుకుంటుంది. ఓ వైపు విచారణ, అరెస్టుల పర్వం కొనసాగుతుండగా మరోవైపు లగచర్లలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ పై దాడి కేసులో గిరిజనులను అరెస్టు చేశారని ఫిర్యాదులు వెళ్లడంతో ఎస్టీ కమిషన్ లగచర్లలో పర్యటించింది.

2వ పేజీలో...



## వణుకుతున్న.. హైదరాబాద్

హైదరాబాద్, : తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో 3 రోజులుగా చలి తీవ్రత పెరిగిపోయింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరం చలికి వణికిపోతోంది. ఉత్తర, దక్షిణ భాగ్యానగరంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. తెలంగాణలో ఉష్ణోగ్రతలు పడిపోయి.. చలి తీవ్రత పెరిగింది. 3 రోజులుగా తెలంగాణలో ఇదే పరిస్థితి ఉంది. ఇటు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.4, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇబ్రహీంపట్నం శివార్లలో 11.4 నమోదైంది. ఉత్తర, దక్షిణ హైదరాబాద్ ఏరియాల్లో 13 నుంచి 15 డిగ్రీలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఇక కోర్ హైదరాబాద్ సిటీలో పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఆయా ప్రాంతాల్లో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో 8 రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# వణుకుతున్న.. హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యంగా హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.అటు తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రత నమోదైంది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని చాలాచోట్ల 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్టోగ్రతలు నమోదయ్యాయి.చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతుందని.. చిన్న పిల్లలు, వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి నుండి పిల్లలను రక్షించడానికి పిల్లలను వెచ్చని దుస్తులు వేయాలని.. వీలైతే లూజ్ ఉన్న దుస్తులు పైనుంచి మరొకటి వేయాలని వైద్యులు సూచిస్తు?నారు. చిన్న పిల్లలకు జలుబు కాకుండా చూసుకోవాలని.. చలికాలంలో జలుబు అయితే తగ్గడం కష్టంగా ఉంటుందని చెబుతున్నారు. నవజాత శిశువు విశ్రాంతి తీసుకునేలా, శ్వాస సమస్యలు లేకుండా చూసుకోవాలని స్పష్టం చేస్తున్నారు.చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై మరింత దృష్టి సారించాలని వైద్యులు చెబుతున్నారు. జలుబు, దగ్గు, ఆస్తమా వంటి వ్యాధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే.. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు,



హృద్రోగ సమస్యలు, ఇతరత్రా రోగాలకు గురయ్యే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. చల్లటి వాతావరణంలో కీళ్లనొప్పులు పెరుగుతాయని.. చలిలో వైరల్ ఫ్లూ ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని చెబుతున్నారు.చలికాలంలో వేడినీళ్లు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆవిరి పడుతూ శ్వాసనాళాలను శుభ్రం చేసుకోవాలంటున్నారు. పాలు, పప్పులు, కూరగాయలు వంటి పోషకాలు, విటమిన్- సి కలిగిన పండ్లు తీసుకోవాలంటున్నారు. వృద్ధులు ఎక్కువగా విశ్రాంతి తీసుకుంటూ.. తగినంత నిద్రపోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. తేలికపాటి నడక, వ్యాయామం ఎంతో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# అసెంబ్లీకి వచ్చే దమ్ముందా కేసీఆర్

మొదటిపేజీ తరువాయి...



50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీదార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం విచారణకు కేసీఆర్ రావాల్సిందేనా

మొదటిపేజీ తరువాయి...

వచ్చే నెల 5 వరకు ఇక్కడే ఉండి పలువురిని విచారించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పీసీ ఘోష్ కమిషన్..మాజీ సీఎం కేసీఆర్‌ను విచారించే అవకాశం ఉ న్నట్లు తెలుస్తోంది.మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు అప్పుడు ఇరిగేషన్ మినిస్టర్‌గా పనిచేసిన హరీశ్ రావును కూడా విచారణకు పిలుస్తారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యుత్ కొనుగోళ్ల ఇష్యూలోనే కేసీఆర్‌ను ఇరికించే ప్రయత్నం జరిగింది. అప్పుడు విద్యుత్ కమిషన్ నోటీసులు ఇస్తే మాజీ సీఎం విచారణకు హాజరుకాలేదు. అంతేకాదు జస్టిస్‌నరసింహారెడ్డి కమిషన్‌కు విచారణార్హత లేదంటూ లేఖ రాశారు.న్యాయసూత్రాలకు విరుద్ధంగా కమిషన్‌ఏర్పాటైందని..అలాంటి కమిషన్‌ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేసీఆర్. దాంతో ఏకంగా విచారణ కమిషన్ చైర్మన్ నే మార్చాల్సి వచ్చింది సర్కార్ కు. మరి ఇప్పుడు కాళేశ్వరం విషయంలో కేసీఆర్ ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ పీసీ ఘోష్ కమిషన్ కేసీఆర్‌ను విచారణ పిలిస్తే వెళ్తారా.? కేసీఆర్ విచారణకు హాజరుకాకపోతే కమిషన్ ఎలా ముందుకు వెళ్తుందనేది ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి..ఈ నెలాఖరున కేసీఆర్‌కు పిలుపు రాబోతుందన్న ప్రచారం జరుగుతోంది. కేసీఆర్ విచారణకు వెళ్లకపోతే అరెస్ట్ చేస్తారన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ అంత డేర్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని హంగామా చేసిన కాంగ్రెస్ఇప్పుటికే డైలమాలో పడింది. లగచర్ల ఘటనలో కేటీఆర్ అరెస్ట్‌పై బ్యాక్ స్టెప్ వేసినా కాంగ్రెస్ పెద్దలు..ఫార్ములా ఈ రేస్ కేసులో గవర్నర్ అనుమతి రాగానే ఆయన్ను జైలుకు పంపుతామంటున్నారు. ఇంతలోనే కాళేశ్వరం విషయంలో కేసీఆర్ కార్నర్ చేసే ప్రయత్నం జరుగుతోందిఅయితే విచారణకు కేసీఆర్‌హాజరవుతారా? లేక జస్టిస్‌ఎల్.నర్సింహారెడ్డి కమిషన్‌కు లేఖ రాసినట్లుగా..జస్టిస్‌పీసీ ఘోష్‌కు లేఖ రాసి దూరంగా ఉ ంటారా? అన్న చర్చ సాగుతోంది. జస్టిస్‌ఎల్.నర్సింహారెడ్డి స్థానంలో నియమితులైన జస్టిస్‌మదన్‌భీంరావు లోకూర్‌కమిషన్‌మాత్రం కేసీఆర్‌ను విచారణకు పిలవకుండానే నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఇప్పుడు కూడా కేసీఆర్‌విచారణకు రాకపోతే..ఆయన ఇచ్చే లేఖనే అభిప్రాయంగా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పీసీ ఘోస్ కమిషన్ విచారణపై కూడా కేసీఆర్ స్టడీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ తనకు నోటీసులు ఇస్తే ఎలా రియాక్ట్ కావాలో కూడా గులాబీ బాస్ ఓ క్లారిటీకి వచ్చినట్లు ఇన్‌సైడ్ టాక్.ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ నుంచి హామీలు, గ్యారెంటీల విషయంలో తీవ్ర ఒత్తిడిని ఫేస్ చేస్తోంది కాంగ్రెస్. అందుకే అపోజిషన్‌లో ఉన్నప్పుడు ఆరోపణలు చేసిన ఇష్యూస్‌లో కేసీఆర్ ఫ్యామిలీని ఇరికించి సైలెంట్ అయిపోయేలా చేయాలని ప్లాన్ చేస్తోందట రేవంత్ సర్కార్. ఈ టైమ్‌లో అటు కాళేశ్వరం విచారణ..ఇప్పటికే జరుగుతోన్న ఫార్ములా ఈ రేస్ కేసు దర్యాప్తు..ఏది ముందు..దేంట్లో అరెస్ట్‌లు ఉంటాయనేది టెన్షన్ క్రియేట్ చేస్తోంది.పీసీ ఘోష్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు అవుతారా లేదా అన్నది ఒక డిస్కషన్ అయితే. ఎలా స్పందిస్తారనేది ఇంకో పాయింట్. అదే సమయంలో ఫార్ములా ఈ రేస్ విషయంలో గవర్నర్ అనుమతిస్తే ప్రభుత్వం ఏం చేయబోతుందనేది కూడా హాట్ టాపిక్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఫస్ట్ ఎవరి అరెస్ట్ ఉంటుంది. ముందు అరెస్ట్ అయ్యేది తండ్రా.. తనయుడా అనేది ఉత్కంఠ రేపుతోంది.

# కాకరేపుతున్న లగచర్ల..

మొదటిపేజీ తరువాయి...

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జటోతు హుస్సేన్, డైరెక్టర్ పీకే రెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు అంతకుముందు రోటిబండ తండాలో పర్యటించారు. గిరిజన సంఘాలు, గ్రామస్థులతో సమావేశమై వారి వెర్షన్ వింటున్నారు అధికారులు. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారనే.. ఫిర్యాదు మేరకు పర్యటన చేపట్టారు. ఇకపై ఎలాంటి అరెస్టు చేయొద్దని కమిషన్ సభ్యులు చెప్పగా.. దాడిలో పాల్గొన్నవారినే అరెస్టు చేస్తున్నామని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.ఈ కేసులో పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డిపై వేటు పడింది. ఆయనను డీజీపీ ఆఫీసుకి అటాచ్ చేస్తూ.. ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అలానే ఈ వ్యవహారంలో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది. ఆ గ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీ రాఘవేందర్ కీలక పాత్ర పోషించినట్టు ఆధారాలు దొరికాయి. లగచర్లకు చెందిన ఆయన? సంగయ్యపల్లిలో ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. గ్రామస్తులను, రైతులను రెచ్చగొట్టాడని.. అధికారులపై దాడికి సిద్ధంగా ఉండాలని ప్రేరేపించినట్టు ఆధారాలు సేకరించారు. ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న రాఘవేందర్‌పై మరికొన్ని కేసులు నమోదు చేసే అవకాశం ఉందని చెప్తున్నారు. ఇక ఇప్పటికే లగచర్ల ఘటనలో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు ఈ దాడి ఘటనలో.. గ్రామస్థులు ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు రాసిన లేఖ బయటపడింది. ఆ లేఖలో చర్చల కోసం అధికారులు వచ్చిన తరుణంలో.. అప్పటివరకు తమతో లేని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కలెక్టర్ డౌన్ డౌన్ అంటూ.. వారిని కొట్టండి అంటూ అరుస్తూ అధికారుల వైపు పరుగెత్తారని రాసుకొచ్చారు. కొందరు కావాలనే చేస్తున్నట్టుగా అనిపించిందని.. ఆ దాడికి గత పదినెలలుగా ఆందోళన చేస్తున్న రైతులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇదంతా ఎవరో కావాలని చేసినట్లుగా.. సొంత లాభం కోసం చేసినట్లుగా అనిపించిందన్నారు.డిసెంబర్ 2023 నుంచి అందరం కలిసి శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నామన్నారు గ్రామస్థులు. ఏ రోజు అధికారులపై దురుసుగా ప్రవర్తించలేదన్నారు. అధికారులు కూడా తమని ఎక్కడా బెదిరించలేదన్నారు. కలెక్టర్ కూడా ఒకసారి అందరితో మాట్లాడారు.. అందరి అభిప్రాయాలను సావధానంగా విని మళ్లీ మాట్లాడదామని చెప్పారని తెలిపారు. మళ్లీ లగచర్లలో సమావేశం పెట్టడానికి అధికారులు వస్తున్నట్టు తెలియగా.. తామంతా సమావేశం దగ్గరకు వెళ్లవద్దని నిర్ణయించుకొని ఊర్లోనే కూర్చున్నామని రాసుకొచ్చారు. ఆ సమయంలోనే మళ్లీ సమావేశం వద్దకు వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్టు లేఖలో పేర్కొన్నారు.మరోవైపు లగచర్ల దాడి కుట్రలో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కీలక నిందితుడు సురేష్ పోలీసుల ఎదుట లొంగిపోయాడు,ఇప్పటికే 5 ప్రాంతాల నుంచి మకాం మార్చిన సురేష్ కోసం లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు. ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. లగచర్లలో కలెక్టర్‌పై దాడి చేయించింది కేటీఆరే అని మంత్రి వ్యాఖ్యానించారు. దాడి చేయించిన వ్యక్తి ఢిల్లీలో ఏం చేస్తున్నాడని మంత్రి ప్రశ్నించారు. అమిత్‌షా రాత్రికి టైం ఇస్తే.. అరెస్టుకు అనుమతి ఇవ్వొద్దని కాళ్లు పట్టుకుంటాడని కోమటిరెడ్డి విమర్శించారు. నిందితుడు సురేష్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో మాట్లాడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని తెలిపారు. చట్టప్రకారం ప్రతి ఒకరిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇక లగచర్లకు బయల్దేరిన బీజేపీ ఎంపీల బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మొయినాబాద్ వద్ద ఎంపీలు డీకే అరుణ, ఈటెల రాజేందర్, మహేశ్వర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దాంతో పోలీసులకు బీజేపీ కేడర్‌కు మధ్య తోపులాట చోటుచేసుకుంది. మొత్తానికి పొలిటికల్ గా కాక రేపుతోన్న ఈ విషయంలో రానున్న రోజుల్లో ఏవేరేవరి పేర్లు బయటికి వస్తాయో అని సర్వత్రా చర్చ జరుగుతోంది.

# వ్యవసాయాభివృద్ధికి చేయూత

మొదటిపేజీ తరువాయి...

రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడిక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కె ట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది. సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమా నులు చార్జీలు వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ డంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

## పోలింగ్ లో సరికొత్త రికార్డు సృష్టించాలి

మొదటిపేజీ తరువాయి...

'మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఓటింగ్ జరుగుతోంది. రాష్ట్ర ఓటర్లు పూర్తి ఉత్సాహంతో ఇందులో భాగస్వాములు కావాలి. ప్రజాస్వామ్య పండుగను సంపూర్ణం చేయాలని కోరుతున్నాను. యువతీ, యువకులంతా ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

రెండు రాష్ట్రాల్లో ఓటింగ్: మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ స్థానాలకు ఓటింగ్ జరగుతోంది. మహారాష్ట్ర అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలో భాగమైన బీజేపీ అత్యధికంగా 149 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 81 స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టింది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ 59 స్థానాల్లో పోటీ చేస్తోంది. ఇకపోతే, జార?ండ్ అసెంబ్లీలో 81 స్థానాలకు ఈ నెల 13న తొలి విడత ఓటింగ్ జరగగా, రెండో విడతలో బుధవారం 36 స్థానాలకు పోలింగ్ కొనసాగుతోంది.

## ఢిల్లీలో క్షీణిస్తున్న గాలి నాణ్యత..

మొదటిపేజీ తరువాయి...

ఈరోజు మరో పదిపాయింట్లు మెరుగుపడినప్పటికీ ఇంకా ప్రమాద కర విభాగంలోనే ఉంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50 శాతం మంది సిబ్బంది ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. 'కాలుష్యాన్ని తగ్గిం చేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంటి నుంచి పనిచేయాలని నిర్ణయించింది. 50 శాతం మంది ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేస్తా రు. దీని అమలు కోసం ఈరోజు మధ్యాహ్నం 1 గంటలకు సచివాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించనున్నాం' అని ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ తెలిపారు. కాలుష్య తీవ్రతను నిరోధించడానికి నగర వ్యాప్తంగా కృత్రిమ వర్షం కురిపించడమొక్కటే మార్గమని ఢిల్లీ సర్కారు తెలిపింది. ఇందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరింది. సాధారణ జీవితాన్ని ప్రభావితం చేస్తున్న ఈ సంక్షోభంపై ప్రధాని జోక్యం చేసుకోవాలని అభ్యర్థించింది.

# సిరిసిల్ల జిల్లాపై సీఎం వరాల జల్లు

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



వేములవాడ, : రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేసారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేసారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేసారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేపట్టారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేసారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేసారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేసారు. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేములవాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

మొదటిపేజీ తరువాయి...

అలాగే కరీంనగర్‌లో, సిరిసిల్లలో గతంలో శంకుస్థాపన చేసిన టీటీడీ దేవాలయాల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఉన్నాయని, వాటి అభివృద్ధికి టీటీడీ తరఫున తోడ్పాటు అందించాలని కోరారు. కేటీఆర్ చేసిన విజ్ఞప్తుల పట్ల బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. టీటీడీ తరఫున తెలంగాణ భక్తుల దర్శనాల విషయంలో, అలాగే ఆలయాల నిర్మాణం, అభివృద్ధి విషయంలో తప్పకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదంఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి:అనంతమైన విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి జిల్లాలో గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. గ్రంథాలయాలలో మన ప్రాచీన చరిత్ర, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులు, దేశాభివఅద్ధికి అలుపెరగని కఅషిచేసిన మహానుభావుల చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, ప్రపంచాన్ని నడిపిస్తున్న సైన్స్ కు సంబంధించిన పుస్తకాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చని, పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి గ్రంథాలయాలు ఎంతో ఉ



పయోగకరమని అన్నారు. ఈ గ్రంథాలయంలో పాఠకుల కొరకు, పోటీ పరీక్షల అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు, మెటీరియల్ ను అందుబాటులో ఉంచడం జరిగిందని, వీటిని సద్వినియోగం చేసుకొని ఇటీవల జరిగిన డి.ఎస్.సి., గ్రూప్-4, పోలీస్ ఉద్యోగాలలో దాదాపు 20 మంది వరకు ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు అవసరమైన సలహాలు, సూచనల కొరకు వారంలో ఒక గంట కేటాయించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, మ్యూజికల్ చైర్, పుస్తకాల ప్రదర్శన, వ్యాసరచన, కవి సమ్మేళనం, పాటల పోటీలు, రంగోలి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి సరిత, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, జిల్లా పరీక్షల అధికారి ఉదయ్ బాబు, అదనపు గ్రామీణ అభివఅద్ధి అధికారి రామకఅష్ణ, గ్రంథాలయ అధికారులు సదానందం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గన్నారు.

## రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**

జననినాదంఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి:వివిధ రంగాలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కఅషి చేసిన వ్యక్తులు, దివ్యాంగుల కొరకు పని చేస్తున్న వివిధ సంస్థల నుండి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు-2024 కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో ఎంపిక అయిన వారికి రాష్ట్రీయ దివ్యాంగుల సాధికారత అవార్డు ను అందించడం జరుగుతుందని, ఇందుకుగాను వివిధ క్యాటగిరీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని తెలిపారు. అర్హత, ఆసక్తి గల దివ్యాంగులు, దివ్యాంగుల సంక్షేమం కోసం కఅషి చేస్తున్న వ్యక్తులు, సంస్థలు ఈ నెల 29వతేదీలోగాతమదరఖాస్తునుహైదరాబాద్ లోనిమలక్‌పేటలోగలదివ్యాంగులు, వయోవఅద్ధులు,ట్రాన్స్‌జెండర్‌వ్యక్తులసాధికారత శాఖ సంచాలకులుకార్యాలయంలోసమర్పించాలని,దరఖాస్తునుఆన్‌లైన్‌లో www.wdsc.telangana.gov.in పొందవచ్చని, వివరాలకు దివ్యాంగుల టోల్ టోల్ ఫ్రీ నెంబర్ 155326 లో సంప్రదించవచ్చని తెలిపారు.

## గ్రూప్-4ద్వారా ఎంపికైన అభ్యర్థుల దఅవపత్రాల పరిశీలన

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదంఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: గ్రూప్-4 ద్వారా రెవెన్యూ శాఖలో ఎంపికైన అభ్యర్థుల దఅవపత్రాలను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 2022 లో నిర్వహించిన గ్రూప్-4 పరీక్షకు సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాలలో 39 మంది అభ్యర్థులు రెవెన్యూ శాఖలో ఎంపికైనందున వారి ధ్రువపత్రాల పరిశీలన కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపికైన 39 మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి మధుకర్, సిబ్బంది అభ్యర్థులు పాల్గన్నారు.

## ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



జననినాదంఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి: వివిధ రకాల భూ సమస్యలపై ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకఅత జిల్లా కలెక్టరేట్ భావన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి ధరణి ధఅవపత్రాలు, కళ్యాణలక్ష్మిపై తహసిల్దారులతో సమీక్షా సమావేశంనిర్వహించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో విరాసత్, భూ విస్తీర్ణం సవరణ, పేరు సవరణ, నిషేధిత జాబితాలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దఅష్టి సారించాలని, కార్యాలయ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. కోర్టు కేసులు ఉన్న వాటిపై రికార్డులను పూర్తిగా పరిశీలించి నివేదిక అందించాలని తెలిపారు. కుల, ఆదాయ, నివాస, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల కొరకు మీ -సేవ ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత గడువులోగా నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి / షాది ముబారక్ కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించిఅర్హులైన వారి జాబితాను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

# ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి

- ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్ర
- కళాబఅందం ప్రచార రథానికి జెండా ఊపి ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్

జననినాదం,ఉట్నూర్ 20: సబ్బండవర్గాల అభివఅద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కఅషి చేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బజ్జు పటేల్ పేర్కొన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ప్రజా పాలన కళాయాత్ర ప్రజారథాన్ని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెద్మ బజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కఅషి చేస్తుందని అన్నారు. సబ్బండవర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి దాదాపు సంవత్సరం కావస్తున్న సందర్భంలో ప్రజా పాలన విజయోత్సవాలను రాష్ట్రమంతా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ తిరుమల, జైనూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావ్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గన్నారు.



## జైనూర్ నూతన మార్కెట్ కమిటీ ఛైర్మన్ కి సన్మానం



జననినాదం,తిర్యాణి,20:జైనూర్ నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ ని బుధవారం తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తరి సాగర్ ఇంటి వద్ద శాలువాతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీని నమ్ముకొని కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తిస్తుందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి పార్టీ కోసం పని చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ బక్కనపల్లి సాయికిరణ్, సైదం లచ్చన్న, చిలుక వినోద్, మేడి రాజు, మల్లేష్, తదితరులు పాల్గన్నారు.

## మహనీయుల చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకం

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- రోంపల్లిలో కుంభ్రం భీం విగ్రహం ఆవిష్కరణ




జననినాదం,తిర్యాణి 20,మహనీయుల చరిత్ర నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. తిర్యాణి మండలంలోని రోంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కుమ్రంభీం నూతన విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య ఆతీథులుగా హాజరయ్యారు. వారి సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేసి కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కుమ్రం భీం,కుమ్రం సూరు, రాంజీగోండ్, వెడ్మరాము పోరాటాలు, వారి ఆశయాలు, త్యాగాలు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రతీ యేట వారి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆదివాసీ కళలు, సంప్రదాయాలను దేశవ్యాప్తంగా వ్యాపించాయన్నారు. తమ సంస్కఅతిని, సాంప్రదాయాలను మరువరాదన్నారు భీం ఆశయాలు నెరవేరాలంటే, అన్నీ రంగాల్లో రాణించాలంటే ప్రతీ ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు అలాగే మారుమూల గ్రామాలైన మంగీ, గుండాల, కౌరగాం, ఎర్రబండ, ఉల్లిపిట్ట, మర్కగూడ, అర్జున్లొద్ది, పంగిడిమాధర నుండి లద్దిగూడ మీదుగా లింగాపూర్ వరకు రోడ్డు నిర్మాణాలకు గతంలోనే నిధులు మంజూరైనా అటవీ శాఖ అనుమతి



లేక పనులు ప్రారంభం కాలేదన్నారు. వాటి పరిష్కారంపై ప్రత్యేక దఅష్టి సారించడం జరిగిందన్నారు. గుండాలకు అవ్వాల్ అంబులెన్స్ మంజూరుకు కఅషి చేస్తామన్నారు. ముందుగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియామకులైన వారిని వారి తల్లిదండ్రులను శాలువాతో సన్మానించారు. అనంతరం మండలకేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యాక్షుడు హన్మాండ్ల జగదీశ్, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, గోండువాన ఘనతంత్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు సిడాం ఆర్లు, కుమ్రంభీం మనమడు కుమ్రం సోనేరావు, ఆదివాసీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ కుమార్, జిల్లా సర్మేడీ కుర్సెంగ మోతిరాం నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు బమ్మెన దశరథం, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య, కిలిశెట్టి శంకరయ్య, ఆయా సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గన్నారు.

## పెరుగుతున్న చలి జాగ్రత్తలు పాటిస్తే సరి



**జిల్లా వైద్యాధికారి సాంబశివరావు వెల్లడి**

వరంగల్ చలి తీవ్రత వలన వృద్ధులు చిన్నపిల్లల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నదని వరంగల్ జిల్లా వైద్యాధికారి బి సాంబశివరావు తెలిపినారు. చలి తీవ్రత క్రమంగా పెరగడం ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరము, శ్వాస సంబంధిత సమస్యలు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని,ఈ నేపథ్యంలో వృద్ధులు చిన్నారులు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.దగ్గు, ముక్కుకారడము, శాస సంబంధిత సమస్యలు, గొంతు నొప్పి, తుమ్ములు వస్తాయని,చిన్నారుల ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ వల్ల ఏర్పడే నిమోనియా బారినపడి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ ,ప్రోటో జోనల్ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.గాలి ద్వారా సూక్ష్మజీవులు శరీరంలో ప్రవేశించి తెల రక్త కణాలను నిర్వీర్యం చేయడంతో రోగనిరోధక శక్తి తగ్గుతుందని తెలిపినారు .పిల్లలు వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధికి గురి అయి ఇబ్బందులు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. చిన్నపిల్లలకు షెటర్స్ ,చెవులకు టోపీ, కాళ్లు చేతులకు చేతులకు గ్లౌస్, సాక్స్ వేయాలని, నెల వయసు గల చిన్నారులను తల్లి పొత్తికడుపులో పెట్టుకోవాల న్నారు. ఉదయం పూట ఎండలో కాసేపు ఉంచాలని, చిన్నారులతో ఉదయము మరియు రాత్రి ప్రయాణాలు చేయవదన్నారు. పిల్లలకు అవసరమైన టీకాలు ఇప్పించాలి ముఖ్యంగా అస్తమ వ్యాధి ఉన్న వారు

## రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

**-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**
**-రేపల్లివాడ జిమ్మింగ్ మిల్లు అకస్మిక తనిఖీ**
**-రైతులను అడిగి సమస్యలు ఆరా**
**-అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల తనిఖీ**



జననినాదం,తాండూర్: తమ పంటలను అమ్మకానికి తెచ్చిన రైతులను వివిధ కారణాలు చెబుతూ ఇబ్బంది పెడితే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం తాండూర్ మండలం పరిధిలోని రేపల్లె వాడలో గల శ్రీరామ, మహేశ్వరి పత్తి జిమ్మింగ్ మిల్లును అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిమ్మింగ్ మిల్లులోని రికార్డులను తనిఖీ చేసి అక్కడ సిబ్బంది ద్వారా పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు అందించాల్సిన సేవలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికి ఉన్న సమస్యలను కలిగి తెలుసుకున్నారు. అక్కడి రైతులు చెప్పుకున్న పలు సమస్యలను నోట్ చేసుకొని, త్వరలోనే మీ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన రాకతో జిమ్మింగ్ మిల్లు సిబ్బంది, తాండూరు మండల అధికారులు పలువురు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జిన్నింగ్ మిల్లు పర్యటన అనంతరం నేరుగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆయన వెంట పాల్గొన్నవారు ఏమర్వో ఇమ్రాన్ ఖాన్,డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్,ఆర్ఐ అంజన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జననినాదం

గురువారం

21-11- 2024

4


# ఆ పెట్రోల్, డీజిల్ వాహనాలపై నిషేధం..


## రోడ్లపైకి వస్తే రూ.20వేల జరిమానా..!



ఢిల్లీ : ఢిల్లీ ప్రభుత్వం రాజధాని ప్రాంతంలో బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ ఫోర్ వీలర్స్‌ను నిషేధించింది. వాయు కాలుష్యం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నది. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-3లో భాగంగా ఆంక్షలు శుక్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4ని అమలులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం మార్గదర్శకాలు పాటించని వారిపై మోటారు వాహనాల చట్టం 1988లోని సెక్షన్ 194(1) ప్రకారం రూ.20వేల భారీ జరిమానా విధించనున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివిధ వర్గాల వాహనాలపై ప్రభావం చూపనున్నది. బీఎస్-3 పెట్రోల్, బీఎస్-4 డీజిల్ తేలికపాటి మోటారు వాహనాలు ఇకపై ఢిల్లీలో నడిపేందుకు అనుమతి ఉండదు. బీఎస్-3, అంతకంటే తక్కువ ప్రమాణాలతో నడిచే డీజిల్ గూడ్స్, అత్యవసర వస్తువనులను రవాణా చేసే వాహనాలను మినహాయించారు. ఢిల్లీ వెలుపలి నుంచి నడిచే తేలికపాటి వాణిజ్య వాహనాలు సైతం నిత్యావసర వస్తువులను తీసుకువెళితే తప్పా నగరంలోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. ఆల్ ఇండియా టూరిస్ట్ పర్మిట్ ఉన్న బస్సులు మినహా బీఎస్-4 ప్రమాణాలకు అనుగుణంగా లేని ఎన్‌సీఆర్ రాష్ట్రాలకు చెందిన బస్సులు రాకుండా చర్యలు చేపట్టారు. యాక్షన్ ప్లాన్-4లో ఢిల్లీలోకి ట్రక్కుల ప్రవేశంపై నిషేధం, అవసరమైన వస్తువులను తీసుకువెళ్లే వాహనాలకు సంబంధించి మినహాయింపులు అమలులో ఉన్నాయి. ఎల్ఎన్‌జీ, సీఎన్‌జీ, బీఎస్-4 డీజిల్, ఈవీ వంటి సహజ ఇంధనాలతో నడిచే వాణిజ్య వాహనాలకు పరిమితి నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే కూల్చివేతలు, మట్టి, నిర్మాణ పనులు తదితర కార్యకలాపాలను పూర్తిగా నిషేధించారు. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్లకు సంబంధించిన ఉల్లంఘనలకు సంబంధించి ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించారు. ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి అక్టోబర్ 31 వరకు 2.7లక్షలుపైగా చలాన్లు జారీ అయ్యాయి. గత మూడేళ్లలు ఇంత పెద్ద ఎత్తున జరిమానాలు విధించడం ఇదే అత్యధికం.

# మందుబాబులకు భారీ షాక్..

## కంగారు పెడుతున్న కొత్త రూల్




అనంతపురం : నేటి సమాజంలో మందుతాగడం ఫ్యాషన్‌గా మారింది. ఆఫీస్ పార్టీలైనా, ఇంట్లో వేడుకలైనా మందు లేకుండా ఏ కార్యక్రమం జరుగదంటే అతిశయోక్తి కాదు. అంతేకాదు వీకెండ్ వచ్చిందంటే చాలు కొందరు మందు పార్టీ కంపల్సరీ చేసుకుంటారు. అయితే అతిగా మద్యం సేవించడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ, చాలా మంది వ్యక్తులు మద్యం తాగడం మాత్రం మానుకోవడం లేదు. సంతోషం, దుఃఖం, విజయాలు, ఓటములు, ఉద్యోగం రావడం, ఉద్యోగం పోగొట్టుకోవడం, పదోన్నతి, పెళ్లి, విడాకులు, పుట్టిన రోజు, డిసెంబర్ 31 వేడుకలు ఇలా ఏ సందర్భమైనా మద్యం పార్టీతో జరుపుకోవడం యువతలో సర్వసాధారణమైపోయింది. ఈ ఆల్కహాల్ కల్చర్ కేవలం యువతతోనే ఆగడం లేదు.. 18 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తుంది. ఏ సందర్భమైనా, పార్టీ అంటే ముందుగా “మందు” ఉండాల్సిందే. తమ ఆర్థిక స్థాయిని బట్టి ఇలా మద్యం పార్టీలు నిర్వహిస్తుంటారు. కొందరు మరో అడుగు ముందుకేసి బహిరంగ ప్రదేశాల్లో, రోడ్లపై, పార్కుల్లో లేదా శివారు ప్రాంతాల్లో మద్యం సేవించి హింసాత్మక ఘటనలకు కారణం అవుతున్నారు. మద్యం మత్తులో గొడవలు, అసాంఘిక కార్యకలాపాలు, జనజీవనానికి అడ్డంకులు కలిగిస్తున్న సంఘటనలు ఇటీవల కాలంలో తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఇది పరిమితికి మించి జరుగుతోందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించేది లేదని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, జనజీవనానికి ఆటంకం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత 24 గంటల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బహిరంగంగా మద్యం సేవించినందుకు 85 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనం నడిపిన 16 మందిపై కేసులు పెట్టారు. రోడ్డు భద్రత ఉల్లంఘనలపై 584 కేసులు నమోదు చేసి రూ.1,29,650 జరిమానా విధించారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి, అనుమానాస్పదంగా సంచరిస్తున్న 98 మందిని తనిఖీ చేశారు. వారిలో నలుగురిని స్టేషన్‌కు తరలించారు. 154 ఏటీఎంలను రాత్రి ఏటీఎం సెంటర్ల భద్రత కోసం తనిఖీ చేశారు. ఎస్పీ హెచ్చరిక.. రోడ్లు, ఫుట్‌పాత్‌లు, పార్కులు, వ్యాపార ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో మద్యం తాగి పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలపై కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. మద్యం వ్యసనం వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజానికి కూడా హానికరం కాబట్టి వాటిపై కఠిన నిబంధనలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎస్పీ హెచ్చరించారు.

## విద్యార్థిడిని కరిచిన పాము

### ఆస్పత్రికి తరలించిన ప్రిన్సిపాల్

హైదారాబాద్,నవంబర్ 20 : నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసీ ప్రాజెక్టు దగ్గర గల జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల వసతి గృహంలో ఉండే గణేష్ అనే విద్యార్థికి పాము కరిచింది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కాగా, గురుకులాలను ప్రభుత్వం గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందేమోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. మరికొంత మంది విద్యార్థులు గురుకులాలను వదిలి ఇంటి బాటపడుతున్నారు. సంవత్సర కాలంలోనే గురుకులాలను ఇరవేండ్ల వెనక్కి తీసుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విద్యార్థి సంఘాలు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి కోసం అదిరిపోయే ప్లాన్



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని వేరే లెవల్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం ప్లాన్ రెడీ చేస్తోంది. చుట్టుపక్కల ఉన్న నగరాలను కలుపుకొని దీన్ని మెగా సిటీగా రూపకల్పన చేయాలని భావిస్తోంది. కొత్త రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్ మతిపోయేలా చేస్తోంది. కోటి మంది జనాభాతో ప్రపంచంలోనే టాప్ మెగా సిటీగా తీర్చిదిద్దాలని స్కెచ్ వేస్తోంది ప్రభుత్వం. అందుకు తగ్గట్టుగానే ప్రతిపా దనలు రెడీ చేసింది. అమరావతితోపాటు విజయవాడ, గుంటూరు, మంగళగిరిని కూడా వేరే లెవల్‌క తీసుకెళ్లాలని సీఆర్డీఏను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాజధాని పరిధిలో 217 చదరపు కిలోమీటర్ల పరిధిలోనే ఉన్నప్పటికీ దాని ఎఫెక్ట్‌తో జరిగే అభివృద్ధిని మాత్రం మిగతా మూడు నగరాలకు వ్యాప్తి చెందేలా చూస్తున్నారు. అందుకోసం ఈ నగరాల్లో ప్రత్యేకంగా తీర్తిదిద్దే పనికి శ్రీకారం చుట్టబోతోంది. రాజధానిగా అమరావతి అభివృద్ధి చేస్తే... లాజిస్టిక్ హబ్‌గా మంగళగిరిని తీర్చిదిద్దనున్నారు. ఎడ్యుకేషన్ హబ్ గుంటూరు మార్చబోతున్నారు. విజయవాడను వాణిజ్య కేంద్రంగా తయారు తయారు చేయనున్నారు. ఇలా నాలుగు సిటీలతో అమరావతిని ప్రపంచంలోనే నెంబవర్ వన్ సిటీల జాబితాలో ఉంచబోతున్నారు. ఇప్పటికే గుంటూరు ఎడ్యుకేషన్‌కు కేంద్రబిందువుగా ఉంది. దీన్నే అవకాశంగా మార్చుకుంటున్న ప్రభుత్వం ఆధునిక ప్రపంచానికి కావాల్సిన వసతులు, విద్య కోర్సులు, ఇతర ఇనిస్టిట్యూట్‌లను అక్కడ ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ ఇప్పటికే ఆటో, వాణిజ్యం పరంగా ముందంజలో ఉంది. దీన్ని మరింతంగా తీర్చిదిద్దబోతున్నారు. అమరావతి అబివృద్ధి కోసం ప్రపంచ బ్యాంక్ నిధులు సాయం చేస్తోంది. త్వరలోనే ఈ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో పడనున్నాయి. ఒక్కసారి నిధులు పడిన వెంటనే అమరావతి పనులు ఊపందుకోనున్నాయి. అమరావతితోపాటు గుంటూరు, విజయవాడ, మంగళగిరిని డెవలప్ చేయనున్నారు. ఈ నగరాల్లో ఉన్న నూజివీడు, తెనాలి, గుడివాడ లాంటి ప్రాంతాలను ప్రత్యేక కేంద్రాలుగా డెవలప్ చేయనున్నారు. ప్రత్యేక విమానాశ్రయాలు, ఇన్నర్, అవుటర్ రోడ్డులు, బైపాస్‌లు, ఏర్పాటు చేస్తారు. అసలు రాజధాని ప్రాంతానికి అన్ని ప్రాంతాల నుంచి త్వరగా చేరుకునే రవాణా వ్యవస్థలు అభివృద్ధి చేస్తారు. అమరావతి ప్రాంతంతోపాటు రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింతగా మెరుగుపడేందుకు ఇటీవల కేంద్రం ప్రకటించిన రైల్వే వ్యవస్థ, అవుటర్ రింగ్‌రోడ్డు సహాయపడ బోతోంది. వీటికి తోడు సూపర్ పాస్ట్ కారిడార్లు కూడా నిర్మించాలని కూడా ప్రభుత్వ ఆలోచిస్తోంది. వీటితోపాటు ఈ నాలుగు నగరాల్లో లేటెస్ట్ టెక్నాలజీని విస్తృతంగా వాడుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో ఎంత జనాభా పెరిగినా సమస్యలు రాకుండా ఉండేలా, ట్రాఫిక్ జంజాటం లేకుండా ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే రోడ్లు అన్నింటినీ అనుసంధానిస్తూ పటిష్టమైన రోడ్లు వేసేందుకు డీపీఆర్ రూపకల్పనకు కన్సెల్టెన్సీలను సీఆర్‌డీఏ ఆహ్వానించింది. ఇన్నర్ రింగ్ రోడ్డు అధ్యయనానికి కూడా కన్సల్టెన్సీలను పిలిచారు. ఇప్పటికే చాలా కంపెనీలు దీని కోసం పోటీ పడుతున్నాయి. సోమవారం ఈ డీపీఆర్ టెండర్లు పరిశీలించి నిర్ణయం తీసుకోనుంది. ఒకసారి టెండర్లు ఖరారు అయిన తర్వాత రెండు నెలల్లో పనులు ప్రారంభించేలా ఆదేశాలు జారీ చేయనున్నారు.

# కంటే కూతుర్నే కనాలనిపించే ఘటన..

## ఈ కథ వింటే కళ్లు చెమ్మగిల్లాక తప్పదు



బడంగ్ పేట్ : వృద్ధాప్యంలో సేవలు చేయలేక తల్లిదండ్రులను అనాథాశ్రమంలో వదిలిపెడుతున్న వారు కొందరయితే...ఆస్తుల కోసం కని పెంచిన తల్లిదండ్రులనే హతమారుస్తున్న మరి కొందరు.. దీనికి భిన్నంగా మానసిక స్థితి సరిగా లేక తప్పిపోయిన కన్నతండ్రి కోసం ఆరేళ్ళుగా వెతుకుతున్న కూతుళ్ళకు ఓ అనాథ ఆశ్రమంలో కనిపించడంతో ఉబ్బితబ్బిపోయారు. తన భర్తను, అత్తమామలను ఒప్పించి మరీ తన తండ్రిని అత్తగారింటికి తీసుకెళ్ళిన కూతుళ్ళు మరెందరికో ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మహబూబ్ నగర్ జిల్లా లింగాల తాలుక బాకారం గ్రామనివాసులు దేరంగుల బాలయ్య (58) ఇరవై ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ కు వచ్చి స్థిరపడ్డారు. బాలయ్యకు భార్య, ఇద్దరు కూతుళ్లు దివ్య, లావణ్యలు, కుమారుడు సంతానం. దీంతో కుమారుడు ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే ఉండేది. బాలయ్య మేస్త్రి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. సాయంత్రం వేళలో కంపౌండ్‌లో కల్లుకు అలవాటు పడ్డాడు. కల్తీ కల్లుతో అతని మానసిక స్థితిపై దెబ్బపడింది. దీంతో ఆరేళ్ల క్రితం బాలయ్య ఇంటి నుంచి బయటికి వెళ్లికనిపించకుండా పోయాడు.ఇద్దరు కూతుళ్లకు వివాహాలు జరిగాయి. పెద్ద కూతురు దివ్య అత్తగారింట్లోనే తన తల్లిని సైతం పెట్టుకుని సేవలు చేస్తుంది. తప్పి పోయిన తండ్రి కోసం ఆరేళుగా కూతుళ్లు దివ్య, లావణ్యలు వెతకని చోటు లేదు. అనాథ ఆశ్రమాలలో సైతం తన తండ్రి దొరకాలని అన్నదానాలు సైతం చేశారు.**మాసిన బట్టలతో రోడ్డుపై ఉన్న బాలయ్యను చేరదీసిన మాతృదేవోభవ అనాథశ్రమం..:** ఆరేళ్ల క్రితం జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి ప్రాంతంలో దీనస్థితిలో పడుకొని ఉన్న బాలయ్యను చూసి మాతృదేవోభవ అనాధా శ్రమం ఫౌండర్ గట్టు గిరి ఆధ్వర్యంలో ఆశ్రమంలో చేర్పించారు. మానసిక స్థితి సరిగా లేని అతనికి ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో చికిత్స ను అందించగా ఆరోగ్యం నెమ్మదిగా కుదుట పడసాగింది. అతని గురించి వివరాలు అడుగగా ఇరవై ఏండ్ల క్రితం హైదరాబాద్ కు వచ్చి మేస్త్రి పని చేస్తున్నాని మాత్రమే చెప్పగలిగాడు. సరైన వివరాలు లేకపోవడంతో ఇంటికి పంపించలేక పోయారు ఆశ్రమ నిర్వాహకులు. నెలరోజుల క్రితం బాలయ్య కూతుర్లు మాతృదేవోభవ ఆశ్రమంలో ఉన్న అభాగ్యులకు అన్నదానం నిర్వహించడానికి ఆశ్ర మానికి వచ్చారు. తమ తండ్రి తప్పిపోయాడని, ఆరేళ్లుగా వెతుకుతు న్నామని కూతుళ్లు దివ్య, లావణ్యలు తెలిపారు. అనాథ ఆశ్రమంలో నెల రోజుల క్రితం తండ్రిని చూసిన గుర్తు పట్టలేక పోయారు.

మరోసారి అన్నదానం చేయడానికి తన తండ్రి బాలయ్య ఫైల్ ఫొటోను తీసుకుని మాతృదేవోభవ ఆశ్రమానికి వచ్చారు. అనుకోకుండా ఒక్కసారిగా బాలయ్య ను చూసి గుర్తుపట్టిన వారి కూతుర్లు భావోద్వేగంతో కంటతడి పెట్టారు. తమ తండ్రి కోసం తాము వెతకని చోటు లేదని మళ్ళి చుస్తామనుకోలేదని భావోద్వేగానికి గురయ్యారు. ఆరేళ్ల క్రితం మాతృదేవోభవ అనాథశ్రమం నిర్వాహకులు గట్టు గిరి తన తండ్రిని ఆశ్రయం కల్పించకపోతే మాకు దక్కేవాడు కాదన్నారు. తమ తండ్రిని ఆరోగ్యంగా తమకు అప్పగించిన ఆశ్రమం ఫౌండర్ గిరికి జీవితాంతం రుణపడి ఉంటామని, ప్రతి నెలా అన్నదానం చేస్తామని ప్రకటించారు. తన తండ్రి తిరిగి తమకు దొరకాడని, ఇంటికి తీసుకువస్తానని అందరిని ఒప్పించి మరీ బాలయ్యను కూతురు దివ్య అత్తగారింటికి తీసుకెళ్లింది. ఈ వీడియోలు సోషల్? మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా విజయోత్సవాలతో కాంగ్రెస్‌కు మైలేజ్ ...?

హైదరాబాద్, : గట్టిగా పోరాడాం. ఎదురేలేదన్న బీఆర్ఎస్‌ను ఓడించాం. కానీ అధికారంలోకి వచ్చాక అదే బీఆర్ఎస్ విమర్శలను గట్టిగా తిప్పికొట్టలేకపోతున్నాం. పవర్‌లోకి వచ్చిన పది నెలల్లోనే ఎంతో చేశాం. అయినా అనుకున్నంత మైలేజ్ రావడం లేదు. దీనంతటికి కారణం ఏంటన్నదానిపై చర్చోపచర్చోలు జరుపుతుందట కాంగ్రెస్ ప్రభుత్వం. ఎంతో చేస్తున్నా.. అది చెప్పుకోవడంలో వెనుకబడిపోతున్నామని భావిస్తున్నారట సీఎం రేవంత్‌రెడ్డి. ఆరు గ్యారెంటీల నుంచి మొదలు ప్రభుత్వ పరంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నా వాటిని జనంలోకి తీసుకెళ్లడంలో ఎందుకో సక్సెస్ కావడం లేదని మధన పడుతున్నారట.అధికారంలో ఉన్నా చాలా విషయాల్లో పైచేయి సాధించలేకపోతున్నామని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి. మరీ ముఖ్యంగా ప్రతిపక్షాలతో పోలిస్తే జనానికి చేరువవ్వడంలో వెనుకబడిపోయామని ఫీల్ అవుతున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ పరంగా ఎంతో చేస్తున్నా అది వెళ్ళాల్సినంత ఎక్కువగా ప్రజల్లోకి వెళ్ళడం లేదన్న భావనలో ఉన్నారట. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే కొన్ని అమలు చేస్తున్నా..ప్రతిపక్షాలు మాత్రం తప్పుడు ప్రచారం చేస్తూ జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని భావిస్తోందట తెలంగాణ ప్రభుత్వం.మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, వరి పంటకు 500రూపాయల బోనస్ వంటి హామీలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయని చెప్తోంది కాంగ్రెస్. ఇక మహిళా సంఘాలకు దాదాపు 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ఇచ్చామంటున్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయడంతో పాటు ప్రతి నియోజకవర్గానికి ఓ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నారట. ఈ ఏడాది కాలంలో దాదాపు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పుకుంటున్నారు. కానీ ఇవేవీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేశామంటోంది కాంగ్రెస్ ప్రభుత్వం. కానీ ఇంకా చాలా మందికి రైతు రుణమాఫీ కావాల్సి ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. 80శాతం మంది రైతులకు రుణమాఫీ అయిందని.. మెజార్టీ రైతులకు రుణమాఫీ జరిగినా..అనుకున్నంత మైలేజ్ రాలేదన్న భావనలో ఉందట ప్రభుత్వం. ఇక త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తారట. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3వేల 500 ఇళ్ల చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయం తీసుకోగా.. ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుడికి 5 లక్షల రూపాయలను చెల్లించేందుకు నిధులను కూడా సిద్ధం చేస్తున్నారట. రైతు భరోసా విధివిధానాలపై క్యాబినెట్ సబ్ కమిటీ రిపోర్ట్ ఇవ్వగానే ఎకరాకు ఏడాదికి 15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఇక మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయల ఇచ్చేందుకు కూడా గైడ్ లైన్స్ రెడీ అవుతున్నాయట. కానీ ఈ విషయాలన్నీ ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట సీఎం రేవంత్ రెడ్డి.ఈ క్రమంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా 26 రోజుల పాటు పెద్దఎత్తున విజయోత్సవాలు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రజా విజయోత్సవాల్లో ఏడాది పాలనలో అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఆరు గ్యారెంటీల్లో 90 శాతం హామీలను అమలు చేశామని చెప్పడంతో పాటు మిగతాహామీలను కచ్చితంగా అమలు చేస్తామనిభరోసా ఇవ్వాలనిప్లాన్ చేస్తున్నారట. మరి కాంగ్రెస్ ప్రభుత్వపెద్దల ప్లానింగ్ ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి.

# ఈ రైలు వర్షం, తుఫాను, భూకంపం నుండి కూడా మిమ్మల్ని కాపాడుతుంది

## ఈ మార్గంలో సర్వీసును స్టార్ట్ చేస్తున్న ప్రభుత్వం




**ఢిల్లీ,:** దేశంలో కొత్త రైల్వే ప్రాజెక్టులు రానున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం హైస్పీడ్ రైళ్లను ప్రవేశపెడుతున్నామన్నారు. 2027 నాటికి దేశంలో బుల్లెట్ రైలు అందుబాటులోకి రానుంది.. ఇందుకోసం కొన్ని భారీ వంతెనలను నిర్మిస్తున్నారు. తొలి బుల్లెట్ రైలు కోసం భారతీయ రైల్వే ప్రయాణికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2026 నాటికి దేశంలోనే తొలి బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.ఈ తొలి బుల్లెట్ రైలు కోసం మహారాష్ట్రలోని ముంబై, గుజరాత్‌లోని అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టుకు జపాన్ సహకారం అందిస్తోంది. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కోసం, జపాన్ తన కంపెనీల నుండి సెంట్రల్ రైలు సెట్లు, సిగ్నలింగ్ వ్యవస్థలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. 2027 నాటికి ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు నడపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముంబై అహ్మదాబాద్ మధ్య నడిచే బుల్లెట్ రైళ్లలో అనేక సేఫ్టీ ఫీచర్లు అందించబడతాయి. ఈ విషయాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో ప్రయాణికుల భద్రతపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నారు. ప్రాజెక్టు కింద నిర్మిస్తున్న బుల్లెట్ రైళ్లను భూకంపాలు, తుపానులు, భారీ వర్షాల నుంచి రక్షించేందుకు ప్రత్యేక పద్ధతిలో డిజైన్ చేస్తున్నారు. రైల్వే సౌకర్యాలను మెరుగుపర చడానికి భారత ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. అదే క్రమంలో, భారతీయ రైల్వే కొత్త బుల్లెట్ రైలు ప్రాజెక్ట్‌లో భూకంప సెన్సార్లు, వర్షపాతం పర్యవేక్షణ వ్యవస్థ, బలమైన గాలుల సమయంలో రైలు భద్రతకు సంబంధించి కొత్త సిస్టమ్‌లను అప్‌డేట్ చేస్తోంది.

భూకంప సెన్సార్: ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్‌లో జపాన్ షింకన్‌సెన్ బుల్లెట్ రైళ్ల సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. ముంబై-గుజరాత్ మధ్య మొత్తం 28 సీస్మోమీటర్ సెన్సార్లను ఏర్పాటు చేయనున్నారు, వాటిలో 22 మహారాష్ట్రలో, 8 గుజరాత్‌లో అమర్చబడతాయి. ఈ సెన్సార్లు భూకంప తరంగాలను పర్యవేక్షిస్తాయి. రైలు భూకంప ప్రభావిత ప్రాంతాలకు చేరుకున్నప్పుడు స్వయంచాలకంగా ఎమర్జెన్సీ బ్రేక్‌లను వర్తింపజేస్తాయి.వర్షం పర్యవేక్షణ: భారీ వర్షం నుంచి బుల్లెట్ రైళ్లను రక్షించేందుకు కొత్త టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. రైలు నడిచే ప్రాంతం. అక్కడి వాతావరణం గురించి తెలుసుకోవడం సులభం, బుల్లెట్ రైళ్లు చెడు వాతావరణం, భారీ వర్షాలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. భారీ వర్షం కారణంగా చాలా సార్లు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, బుల్లెట్ రైళ్లలో వర్షాన్ని పర్యవేక్షించడానికి రైల్వే కొత్త వ్యవస్థను ఏర్పాటు చేస్తుంది.అధిక వేగం గాలులను గుర్తించడం: ముంబై-అహ్మదాబాద్ మధ్య నడిచే బుల్లెట్ రైళ్లు అనేక తీర ప్రాంతాల గుండా వెళతాయి. అందువల్ల, బలమైన గాలుల వల్ల రైళ్లు ప్రభావితం కాకుండా చూసేందుకు, తుఫానుల గురించి ముందుగానే తెలుసుకోవాలి. దీని కోసం రైల్వే వారు గాలుల వేగాన్ని గుర్తించేందుకు వయాడక్ట్ వెంబడి 14 చోట్ల ఎనిమోమీటర్‌లను ఏర్పాటు చేస్తారు. ఇది గంటకు 0 నుండి 252 కిలోమీటర్ల వేగంతో వీచే గాలుల డేటాను ఇస్తుంది. తద్వారా రైలు వేగం అందుకు అనుగుణంగా మారుతుంది. గాలి వేగం ఎక్కువగా ఉంటే రైలు వేగం ఆటోమేటిక్ గా తగ్గుతుంది.

జననినాదం

# పవన్ కళ్యాణ్ ను ఇంప్రెస్ చేసిన 'మహేంద్రగిరి వారాహి ' మూవీ టీమ్




సినిమా అంటే ప్యాషన్ తో వచ్చి ఇక్కడ ఏదో ఒకరకంగా తమను తాము ప్రూవ్ చేసుకోవాలని ప్రయత్నం చేసే వ్యక్తులు చాలామంది ఉన్నారు. అందులో డైరెక్షన్ మీద ఇంట్రెస్ట్ ఉన్నవాళ్లు మాత్రం చాలా ఎక్కువ సంఖ్యలో ఉన్నారనే చెప్పాలి. ఇక ఏది ఏమైనా కూడా సినిమా ఇండస్ట్రీలో రాణించాలి అంటే మామూలు విషయు వైతేకాదు. సగటు ప్రేక్షకుడిని మెప్పించాలిఅంటే అద్భుతం జరగాలి లేదంటే మాత్రం సినిమాలు ఫ్లాప్ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక ఏది ఏమైనా కూడా సుబ్రమణ్య పురం, లక్ష్య లాంటి రెండు సినిమాలతో మంచి గుర్తింపును సంపాదించుకున్న దర్శకుడు సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో సుమంత్ హీరోగా తెరకెక్కుతున్న 'మహేంద్రగిరి వారాహి' సినిమా 95% షూటింగ్ ను కంప్లీట్ చేసుకుంది. అయితే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన గ్లింప్స్ ప్రేక్షకులను అలరించడమే కాకుండా ప్రతి ఒక్కరిలో అటెన్షన్ ని క్రియేట్ చేస్తుంది. మొత్తానికైతే ఈ సినిమాను సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్రణాళికలను రూపొందిస్తున్నారు. ఇక ఏది ఏమైనా కూడా ఈ సినిమాతో తమకంటూ ఒక అద్భుతాన్ని సృష్టించి టాప్ డైరెక్టర్ల లిస్టులో తను కూడా చేరాలనే ప్రయత్నంలో 'సంతోష్ జాగర్లపూడి' తీవ్రమైన ప్రయత్నం అయితే చేస్తున్నాడు. ఇక ఇదిలా ఉంటే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి చాలా ఇష్టమైన వారాహి అమ్మవారి మీద సినిమా చేస్తున్నారు. కాబట్టి ఈ సినిమా ఎలా ఉండబోతుంది అనే విషయాన్ని అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఈ సినిమా యూనిట్ ని కలవబోతున్నాడనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. ఇక ఏది ఏమైనా అమ్మవారి గొప్పతనాన్ని తెలియజేసే సినిమాగా రాబోతున్న మహేంద్రగిరి వారాహి సినిమాకి పవన్ కళ్యాణ్ అండగా నిలువబో తున్నాడనే విషయం అయితే చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఇక మొన్నటిదాకా వారాహి మాలను ధరించిన పవన్ కళ్యాణ్ ఎలక్షన్స్ లో తన ప్రచారం కోసం తెచ్చుకున్న వాహనానికి కూడా 'వారాహి' అనే పేరును పెట్టడం విశేషం ఇక మొత్తానికైతే పవన్ కళ్యాణ్ ఈ సినిమా విషయంలో చాలా హ్యాపీగా ఉన్నట్టుగా తెలుస్తోంది. అలాగే సినిమా హీరో అయిన సుమంత్, దర్శకుడు అయిన సంతోష్ జాగర్లపూడి, ప్రొడ్యూసర్ అయిన మధు కలిపు లకు పవన్ కళ్యాణ్ నుంచి పిలుపు వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇక పవన్ కళ్యాణ్ కొంచెం ఫ్రీ అవ్వగానే వీళ్లతో మీటింగ్ కి రెడీ అవుతాడు.

# కాంతార నుండి స్పెషల్ వీడియో..భలేగా ఉందే




కాంతారా 2022లో విడుదలైన తెలుగు సినిమా. కన్నడలో హొంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ సినిమాకు దర్శకత్వం వహించగా రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ సినిమాను తెలుగులో గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ తెలుగులో విడుదల చేసింది. రిషబ్ శెట్టి, కిషోర్‌కుమార్, అచ్యుత్ కుమార్, సప్తమిగౌడ, ప్రమోద్‌శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా సెప్టెంబర్ 30న కన్నడలో విడుదలై, తెలుగులో అక్టోబర్ 15న విడుదలైంది. రిషభ్ శెట్టి నటనకుగాను జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం దక్కింది.ఇప్పుడు 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హీరో రిషభ్ శెట్టినే దర్శకత్వం వహిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి తాజాగా ఓ స్పెషల్ వీడియో రిలీజైంది. ఇక 'కాంతార' తొలి పార్ట్?లో చూసిన కథకు ముందు ఏం జరిగింది? అనేది ఈ కాంతార చాప్టర్ 1లో చూపించనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ రెండు షెడ్యూళ్లు పూర్తైంది. రీసెంట్?గా మూడో షెడ్యూల్? షూటింగ్ కూడా ప్రారంభమైంది. ఈ షెడ్యూల్?లో హీరో రిషభ్ శెట్టి పాల్గొంటున్నారు. నాన్ స్టాప్?గా 60 రోజులపాటు ఈ షూటింగ్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్?లోని కీలక సన్నివేశాలు, పాటలు చిత్రీకరించనున్నట్లు సమాచారం.కాంతార తొలి భాగాన్ని కేవలం రూ. 15 కోట్ల బడ్జెట్?తో నిర్మించారు. కథంతా అటవీ ప్రాంతం బ్యాక్?డ్రాప్?లో తీయడం వల్ల పెద్దగా ఖర్చు అవ్వలేదు. కానీ, ఈ ప్రీక్వెల్ మాత్రం భారీ బడ్జెట్?తో తెరకెక్కిస్తున్నారు. దీనికి దాదాపు రూ. 125 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ 4వ సెంచరీలోదని, రిషభ్ శెట్టి కూడా భారీగానే రెమ్యునరేషన్ అందుకుంటున్నారని ఇన్?సైడ్ టాక్. మూవీలో వీఎఫ్?ఎక్స్ డిజైన్స్ ఎక్కువగా ప్లాన్ చేస్తున్నారట. అందుకనే బడ్జెట్ రేంజ్ పెరిగినట్లు తెలుస్తోంది.

# రామ్ చరణ్ సుకుమార్ కాంబో ఫిక్స్



తెలుగు సినిమా పరిశ్రమలో తన ప్రత్యేకమైన శైలితో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు సుకుమార్ ప్రస్తుతం "పుష్ప 2? సినిమాతో మరో మైలురాయి చేరుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ సినిమా ద్వారా సుకుమార్ తనకంటూ ప్రత్యేకమైన హిట్ క్రియేట్ చేయాలని చూస్తున్నాడు, దీనితో అతనికి మరింత ఖ్యాతి వస్తుందని భావిస్తున్నారు."పుష్ప 2" ట్రైలర్ ఇటీవల విడుదల చేయగా, అది ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకుని, వారి అంచనాలను పెంచుతూ సినిమా కోసం అంచనాలు పెంచింది. ట్రైలర్‌లోని ఉత్కంఠభరితమైన క్షణాలు, నైపుణ్యం మరియు మంచి కథా నిర్మాణం ప్రేక్షకులను మరింత కవరించుకున్నట్లే. సుకుమార్ ఈ ప్రాజెక్టుతో మరొక బ్లాక్‌బస్టర్‌ని తన ఖాతాలో వేసుకోవాలని ఉత్సాహంగా ఉన్నాడు.ప్రస్తుతం, సుకుమార్ తన సినిమాలతో తన పేరును ఇంకా మరింత పటిష్టంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాడు. గతంలో తీసిన సినిమాలు కూడా బాగానే ఆకట్టుకున్నాయి. ప్రతి సినిమా విషయంలో ఆయన చాలా జాగ్రత్తగా ఆలోచించి, తన ప్రత్యేకతను తెలియజేయాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ మార్గంలో "పుష్ప 2" సినిమాతో కూడా సుకుమార్ మరింత అంచనాలు అందుకుంటున్నాడు.అయితే, ఈ సినిమాలో ప్రభావవంతమైన అంచనాలు మాత్రమే కాకుండా, ఇతర పెద్ద ప్రాజెక్టులపై కూడా సుకుమార్ దృష్టి పెట్టాడు. "పుష్ప 2" 1000 కోట్లు వసూలు చేసే అవకాశాలు ఉన్నాయని సుకుమార్ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నాడు. ఈ విజయం సాధించిన తర్వాత, ఆయన తన తదుపరి చిత్రాన్ని టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్‌తో చేయబోతున్నట్లు సమాచారం. రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే, సుకుమార్‌తో సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని తెలుస్తోంది. ఈ సినిమా కాన్సెప్ట్ గురించి చాలామంది జోక్యం చేసుకుంటున్న ప్పటికీ, ఈ కాంబో మరోసారి భారీ విజయం సాధిస్తుందని ప్రేక్షకులు ఆశిస్తున్నారు. ఇలా, సుకుమార్ తన దర్శకుడిగా ఉన్న ప్రత్యేకతను మరింత పెంచుకోవాలని చూస్తున్నాడు, అదే సమయంలో రామ్ చరణ్‌తో చేసిన కాంబోపై కూడా ఆసక్తి నెలకొంది.

# నాగచైతన్య జోడీగా..



ప్రస్తుతం తెలుగు చిత్రసీమలో పంజాబీ భామ మీనాక్షి చౌదరి హవా నడుస్తున్నది. ఈ ఏడాది వరుసగా భారీ సినిమాల్లో ఆమె అవకాశాలను సొంతం చేసుకుంది. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్' చిత్రంతో కెరీర్‌లోనే మంచి విజయాన్ని దక్కించుకోవడం ఈ సొగసరికి బాగా కలిసొచ్చింది. మీనాక్షి చౌదరి కథానాయికగా నటించిన 'మెకానిక్ రాకీ' ఈ శుక్రవారం విడుదల కానుంది. మరో ఏడాది పాటు ఈ ముద్దుగుమ్మ డేట్స్ ఖాళీగా లేవని ఇండస్ట్రీలో వినిపిస్తున్నది. ఈ నేపథ్యంలో మీనాక్షి చౌదరి తెలుగులో మరో బంపరాఫర్‌ను దక్కించుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. యువ హీరో నాగచైతన్య ప్రస్తుతం 'తండేల్' సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా అనంతరం ఆయన 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది. ప్రస్తుతం కథానాయిక కోసం అన్వేషణ సాగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఇద్దరు నాయికలకు చోటుందని, అందులో ఒకరిగా పూజాహెగ్డేను ఇప్పటికే ఖరారు చేయగా..రెండో నాయికగా మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారని తెలిసింది. త్వరలో అధికారిక ప్రకటన రానుందని సమాచారం. చైతన్య సరసన మీనాక్షి చౌదరి నటించడం ఇదే తొలిసారి. వీరిద్దరి కాంబినేషన్ కొత్తగా ఉంటుందని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇలా వరుసగా భారీ ఆఫర్లతో ఇండస్ట్రీలో లక్కీయెస్ట్ హీరోయిన్‌గా చెలామణి అవుతున్నది మీనాక్షి చౌదరి.

# సూర్య సినిమాలో శ్రియ క్లారిటీ ఇచ్చిన నటి



తమిళ సినీ పరిశ్రమలో హృదయాన్ని గెలుచుకున్న హీరో సూర్య, ప్రతిభా దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు కలిసి రూపొందిస్తున్న కొత్త సినిమా సూర్య 44 ఇప్పటికే భారీ అంచనాలను క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం కోసం ఫాన్స్ మరియు సినీ ప్రముఖుల మధ్య గట్టి ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, ఈ సినిమా టైటిల్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు, కానీ సినిమా సంబంధించి మరెన్నో విషయాలు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం, ఈ చిత్రంలో శ్రియ ఒక ప్రత్యేక గీతంలో నటించారని రూమర్లు వినిపించాయి. ఈ విషయం త్వరగా సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది, అయితే దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు మరియు నిర్మాతలు ఈ విషయంపై ఇప్పటి వరకు ఏం మాట్లాడలేదు. కానీ తాజాగా శ్రియ ఈ వార్తపై క్లారిటీ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ, సూర్య 44 చిత్రంలో ఆమె ప్రత్యేక గీతంలో నటించడానికి అంగీకరించారని ప్రకటించారు. శ్రియ ఈ సినిమాతో పునరాగమనం చేస్తున్నట్లు తెలుస్తోంది, ఎందుకంటే ఆమె ఎప్పుడూ తన అభిమానులతో గట్టి అనుబంధాన్ని కలిగి ఉంది. ఈ ప్రత్యేక గీతంలో ఆమె ప్రభావం గేమ్-చేంజర్ కావచ్చని భావిస్తున్నారు. ఈ పాటలో ఆమె నటనతోనే సినిమా మరింత ఆకర్షణీయంగా మారే అవకాశం ఉంది. సూర్య మరియు శ్రియ కాంబినేషన్ ప్రేక్షకులను ఎంతో ఉత్సాహపరుస్తోంది. సూర్య తన పట్టు కడుతున్న నటనతో ఈ సినిమాకు కొత్త బలాన్ని తీసుకురావడం ఖాయం. శ్రియ యొక్క చాతిమైన మరియు అందమైన లుక్స్‌తో ఈ ప్రత్యేక గీతం చాలా ఆకట్టుకునేలా ఉండబోతుంది. కార్తీక్ సుబ్బరాజు, ఈ సినిమాతో తన ప్రత్యేకమైన స్క్రీన్-రైటింగ్ మరియు డైరెక్షన్‌తో మరోసారి ప్రేక్షకుల మనసులను గెలుచుకునేందుకు సిద్ధమయ్యారు. జిగర్తండా, పెట్టా వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న కార్తీక్, సూర్య వంటి పెద్ద నటుడితో పని చేయడం మరింత ఆసక్తిని కలిగిస్తుంది. ఈ సినిమా కోసం శ్రియను ఎంపిక చేయడం, ఆమె టాలెంట్‌ను మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై చూపించే అవకాశం ఇచ్చింది. శ్రియ గతంలో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.ఇప్పటికే సినిమా మీద అంచనాలు భారీగా పెరిగాయి. ఇది శ్రియకు, సూర్యకు, కార్తీక్ సుబ్బరాజుకు మరింత విజయాన్ని తెచ్చిపెట్టే అవకాశం. మరిన్ని అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా విడుదల దగ్గరగా వస్తున్న కొద్దీ, మరింత సమాచారం బయటకు రానుంది. సూర్య 44 చిత్రంపై మరిన్ని అప్‌డేట్స్ కోసం అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.